RNI: TGTEL/25/A0237

MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ / ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 128 పేజీలు : 6 బుధవారం 21 మే 2025

## నారా లోకేష్ కు ప్రమోషన్..



మన సాక్షి గొంతుక డెస్క్ ఇటు పార్టీ మహానాడు వేదికగా కీలక ప్రకటనలకు రంగం సిద్దమైంది. కొత్త టీంల రూపకల్పన పైన ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. నారా లోకేష్ కు ప్రమోషన్ దాదాపు ఖాయమైంది. సీనియర్ల బాధ్యతలు మారనున్నాయి. దీంతో, మహానాడు వేదికగా చేసే నిర్ణయాల పైన పార్టీ - కూటమిలో ఉత్కంఠ పెరుగుతోంది.టీడీపీ - కూటమి ప్రభుత్వంలో కొత్త నిర్ణయాలు జరగనున్నాయి. ఈ నెల 27వ తేదీ నుంచి మూడు రోజుల పాటు కడపలో టీడీపీ మహానాడు జరగనుంది. పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చిన తరువాత జరుగుతున్న వేడుక కావటంతో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇదే సమయం లో పార్టీలో కీలక మార్పులకు రంగం సిద్దమైంది. కొంత కాలంగా లోకేష్ కు ప్రమోషన్ గురించి పార్టీ లో చర్చ జరుగుతోంది. లోకేష్ కు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలనేది పార్టీలోని కొందరు నేతల డిమాండ్. కాగా, ఈ డిమాండ్ తెర మీదకు వచ్చిన తరువాత పవన్ మద్దతు దారుల నుంచి అభ్యం తరాలు వ్యక్తం అయ్యాయి. సోషల్ మీడియా వేదికగా భిన్నాభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. దీంతో, ఎవరూ ఈ అంశం పై మాట్లాడ వద్దని టీడీపీ ఆదేశించింది.ఇక, ఇప్పుడు ఏడాది పాలన పూర్తవుతున్న వేళ మరో సారి లోకేష్ ప్రమోషన్ పైన చర్చ తిరిగి మొదలైంది. లోకేష్ కు పార్టీలో వర్కింగ్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు అప్పగించాలని మహానాడు వేది క గా పార్టీ నేతలు డిమాండ్ చేయాలని భావిస్తున్నారు. తాజాగా జరిగిన పొలిట్ బ్యూరో సమావేశం లొ లోకేష్ మండల స్థాయి నుంచి ఏ నేత వరుసగా మూడు సార్లు కంటే వరుసగా పదవుల్లో కొనసా గరాదని ప్రతిపాదన చేయగా, ఆమోదం లభించింది. ఇదే ఫార్ములా పార్టీ జాతీయ - రాష్ట్ర కమిటీ ల్లోనూ అమలు చేస్తారా అనేది స్పష్టత రావాల్సి ఉంది. లోకేష్ ను మంత్రిగా పరిమితం చేయకుం డా పార్టీ - ప్రభుత్వం రెండింటా కీలక పదవి ఉండాలనేది ఆయన మద్దతు దారుల డిమాండ్. కాగా, చంద్రబాబు సైతం భవిష్యత్ రాజకీయాలకు అనుగుణంగా లోకేష్ కు అవకాశాలు కల్పించా లని భావిస్తున్నట్లు తెలుస్తోంది.

## జగన్ 2.0 చూపిస్తా...

మన సాక్షి గొంతుక డెస్క్ టమికి మాజీ సీఎం వైఎస్ జగన్ వార్నింగ్ ఇచ్చారు. మీరు ఏ బుక్కులో పేరు రాసుకుంటారో రాసుకోండి అంటూ ఓ రేంజ్ లో రెచ్చిపోయారు. నేను సీఎం అయ్యాక.. సినిమా ఎలా చూపించాలో అలా చూపిస్తానని వార్నింగ్ ఇచ్చారు జగన్జగన్ మాట్లాడారు. మేము మాత్రం అన్యాయం చేసిన వాళ్లకు



సినిమా చూపిస్తాం%ొ% ఎవ్వడినీ వదిలిపెట్టేది లేదన్నారు. ఒక్కొక్కడికి సినిమా ఎలా చూపించాలో అలా చూపిస్తామని హెచ్చరించారు మాజీ సీఎం వైఎస్ జగన్. రిటైర్డ్ అయినా సరే లాక్కుని వస్తాం.. దేశం విడిచిపెట్టి వెళ్లినా సరే రప్పిస్తామన్నారు. అన్యాయాలు చేసిన వారి సినిమా చూపిస్తామని తెలిపారు.

## రైతుల్ని ఆదుకునేందుకు సిద్ధం

మన సాక్షి గొంతుక డెస్క్ రైతుల్ని ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నామని సీఎం చంద్రబాబుప్రకటించారు. మంగళవారం రైతుల సమస్యలపై ఏపీ క్యాబినెట్‌లో సుదీర్ఘ చర్చ జరిగింది. గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది పలు రకాల పంటల దిగుబడులు పెరిగాయని అధికారులు వివరించారు.మిర్చి, పొగాకు, ఆక్వా, కోకో, చెరుకు, మామిడి వంటి పంట ఉత్పత్తుల ధరలు తగ్గడానికి గల కారణాలు అధికారులు వివరించారు. దేశ, విదేశాల్లో తాజా పరిస్థితి వివిధ పంటల ధరలపై ప్రభావం చూపింది



## ఈసారి అత్యధిక వర్షపాతం..



మన సాక్షి గొంతుక డెస్క్ వాతావరణ శాఖ ఈసారి దేశ ప్రజలకు ముందుగానే తొలకరి వాన కబురు చెప్పింది. ప్రతి ఏటా జూన్‌లో ప్రవేశించే రుతుపవనాలు ఈసారి ముందుగానే వచ్చేస్తున్నాయి.ఇంకో నాలుగు రోజుల్లో నైరుతు రుతుపవనాలు కేరళలో ప్రవేశించబోతున్నాయని వాతావరణ శాఖ చల్లని కబురు చెప్పింది.నైరుతి రుతుపవనాలు మరో నాలుగైదు రోజుల్లో కేరళను తాకనున్నాయని భారత వాతావరణ విభాగం వెల్లడించింది. ప్రస్తుతం శ్రీలంక, అండమాన్‌లో రుతుపవనాలు విస్తరించాయని.. మరో నాలుగైదు రోజుల్లో అత్యంత త్వరగా కేరళను తాకే అవకాశం కనిపిస్తోందని ఐఎండీ తెలిపింది. జులై 8 నాటికి ఇవి దేశమంతా విస్తరించనున్నాయి

## ఆర్మీకి 5 నెలల జీతం విరాళంగా



మన సాక్షి గొంతుక డెస్క్ మహిళా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఒక గొప్ప నిర్ణయం తీసుకున్నారు. దేశ రక్షణ కోసం సేవలందిస్తున్న ఆర్మీకి ఆమె ఐదు నెలల జీతాన్ని విరాళంగా ప్రకటించారు . ఇది ఒక్క నియోజకవర్గం కాదు, రాష్ట్రానికే గర్వకారణంగా మారింది.క్షణం ఆమెకు ఎంతో గౌరవంగా అనిపించినట్టు వివరించారు. దేశాన్ని కాపాడుతున్న సైనికుల కోసం ఐదు నెలల వేతనం త్యాగం చేయడాన్ని తానొక బాధ్యతగా భావించారట.ఈ ప్రకటన చేసిన తర్వాత ఆమెపై ప్రశంసల జల్లు కురిసింది. సామాజిక మాధ్యమాల్లోనూ, మీడియాలోనూ ఆమె గొప్ప మనసు చర్చకు మారింది.ఒక మహిళా ఎమ్మెల్యేగా భూమా అఖిలప్రియ, తీసుకున్న ఈ అడుగు యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.

## పేద ప్రజలకు న్యాయం చేసే భూ భారతి చట్టం

మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేద ప్రజలకు న్యాయం జరిగే దిశగా ఆలోచించి భూ భారతి చట్టం వెలుగులోకి తీసుకుని వచ్చిందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.గత ప్రభుత్వం అమల్లోకి తీసుకు వచ్చిన ధరణి లో ఉన్న లోపాలను, మిగిలి



ఉన్న భూ సమస్యల పరిష్కారానికి ప్రతిష్టాత్మకంగా భూ భారతి ఆర్ఓఆర్ 2025వ చట్టం తీసుకురావడం జరిగిందని, సుమారుగా లక్ష మంది తో చర్చలు జరిపి పేద రైతులకు ఎటువంటి అన్యాయం జరగకుండా ధరణిలో పరిష్కారం కానీ మిస్సింగ్ సర్వేనెంబర్, రైతుల వివరాలలో తప్పులు, డి ఎస్ పెండింగ్, అసైన్డ్ పట్టా, నిషేధిత జాబితా మార్పు, వారసత్వం, భూసేకరణ సమస్యలు, అటవీ శాఖ రెవెన్యూ శాఖల మధ్య వివాదాస్పదంగా మారిన భూముల మార్పుల వివరాలు, తదితర అంశాలను దృష్టిలో పెట్టుకొని ఆర్ఓఆర్ చట్టం వెలుగులోకి తేవడం జరిగిందని ఆయన అన్నారు. భీమవరం మండలంలో 2000 మంది రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులు చేసుకోవడం జరిగిందని అందులో చాలా వరకు సాదాబైనామాలకు సంబంధించిన సమస్యలు ఉన్నాయని వాటిని కూడా అతి త్వరలో పరిష్కరించే దిశగా కృషి చేస్తామని అన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఘనంగా హనుమాన్ శోభాయాత్ర.





మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. బచ్చన్నపేట మండలంలోని బండ నాగారం గ్రామంలో అంగరంగ వైభవంగా హనుమాన్ శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. శోభాయాత్రలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జైశ్రీరాం.. జైజై శ్రీరాం.. రామలక్ష్మణ జానకీ.. జై బోలో హనుమాన్‌కీ అంటూ భక్తుల నినాదాలతో రామ, హనుమంతుల నామస్మరణ మార్మోగింది. గ్రామంలో హనుమాన్ ఆలయంలో గ్రామస్తులు భక్తులు మంగళ హారతులతో, కొబ్బరికాయలతో స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు, ఆంజనేయ స్వామి ఆలయంలో పూజారా లు,జంగిలి, ఆంజనేయులు, శ్రీరామ్ శర్మ లు, భక్తులచే,యజ్ఞాన్ని నిర్వహించారు, రిటైర్డ్ ఉపాధ్యాయులు కొల్ల నర్సిరెడ్డి సహకారంతో ఆలయ ప్రాంగణంలో అన్నదానం నిర్వహించారు, నల్ల సంజీవ్ హెూమం అయ్యే ఖర్చును అందించారు, ఆంజనేయస్వామి మాలదరణ ధరించిన స్వాములఆట పాటలు పలువురిని ఆకట్టుకున్నాయి, అనంతరం కొల్ల నర్సిరెడ్డి, రాపల్లి చక్రపాణిలు మాట్లాడుతూ, భక్తుల సహకారంతో స్వామి ఆలయంలో ప్రతి సంవత్సరం ఆంజనేయ స్వామి ఆలయంలో యజ్ఞలు హెూమాలు తదితర కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు, దైవభక్తి కోసం నిరంతరం సేవలందిస్తున్న రా పెల్లి చక్రపాణి ని, గుడి ఆవరణలో ఘనంగా సన్మానించారు,అనంతరం స్వాములు కాలినడకన కొండగట్టుకు బయలుదేరి వెళ్లారు,ఈ కార్యక్రమంలో, కొల్ల వెంకటరెడ్డి, కొప్పురప్పు విప్లవ్ రెడ్డి, కొప్పురపు రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, చల్ల సురేందర్ రెడ్డి, కొప్పురపు శ్రీనివాస్ రెడ్డి,రాము మురళి, జంగిలి సాయిలు,స్వాములు, బాల్ లింగం, మల్లిపెద్ది ప్రవీణ్, బత్తిని సాయిబాబా, గౌరారం శ్రీకాంత్ దామెర సురేష్,ఈ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంజన్నకు ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే సత్యం



మన సాక్షి గొంతుక/మల్యాల మల్యాల మండలం కొండగట్టు పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మరియు ప్రతి సంవత్సరం ఆనవాయితీగా భద్రాచలం నుండి వచ్చే పట్టు వస్త్రాలను సమర్పించిన భద్రాచలం ఆలయ ఈవో రమాదేవి. ఈ సందర్భంగా వారిని ఆలయ అర్చకులు, అధికారులు మంగళ వాయిద్యాలు, పూర్ణకుంభంతో అంగరంగ వైభవంగా, సాంస్కృతిక కార్యక్రమాల మధ్య స్వామి వారిని ఊరేగించి స్వాగతం పలికి శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే సత్యం, భద్రాద్రి ఆలయ ఈవో రమాదేవికి వేద ఆశీర్వచనం ఇచ్చి స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వామిక వారికి ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. జయంతి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. యాగశాలలో వేదమంత్రోత్సవాలతో ప జయంతి వేడుకలు ఘనంగా ప్రారంభమైనట్లు ఆలయ అర్చకులు, అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీకాంత్ రావు, సూపర్డెంట్లు సునీల్, చంద్రశేఖర్, హరిహరనాథ్, స్థానాచార్యులు కపిందర్,ఉప ప్రధాన అర్చకులు చిరంజీవి, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



మన సాక్షి గొంతుక/మల్యాల మల్యాల మండల కేంద్రంలో మంగళవారం మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం చేతుల మీదుగా మండలానికి చెందిన పలు గ్రామాల వారికి 38,04,408 విలువ గల కళ్యాణ లక్ష్మి చెక్కులు 38 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లీశ్వరి శ్రీనివాస్ గౌడ్,దారం ఆది రెడ్డి ,వెల్మ లక్ష్మారెడ్డి, జిల్లా యువజన అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగరపు తిరుపతి, సింగిల్ విండో చైర్మన్లు ముత్యాల రామలింగ రెడ్డి, తొట్ల చంద్రశేఖర్, మ్యాక లక్ష్మణ్, కంచర్ల లక్ష్మణ చారి, సంత ప్రకాష్ రెడ్డి, కనకట్ల జలంధర్,స్వామి రెడ్డి,నేరెళ్ల సతీష్ రెడ్డి, కటుకూరి ప్రశాంత్,నక్క అనిల్, ముప్పారపు సాగర్, బివి రమణ, కిషన్ రెడ్డి,వెంకటేష్,కట్కం వినయ్, శ్రీ కోటి శ్రీకాంత్,ఎండి ఇమామ్, ప్రసాద్, చెట్పల్లి నరేష్,మల్లయ్య, మరాఠి గంగారెడ్డి,దిండు ప్రవీణ్,రామగిరి మురళి , శ్రీకాంత్, చిరుత మారుతి, సాయి తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపేట సభలో ప్రకటించిన లక్ష కోట్లు ఎక్కడ

## :-బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ట సుధాకర్ రెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ హైదరాబాద్ నిన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నల్లమల పర్యటన, నల్లమల డిక్లరేషన్ ప్రకటనపై బీజేపీ నాయకులు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీజేపీ నేతలు మాట్లాడుతూ, మహబూబ్ నగర్ జిల్లా నారాయణపేట సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నా సహచర మంత్రి వర్యులు అనుమతితో ఉమ్మడి పాలమూరు జిల్లాకు లక్ష కోట్లు తెచ్చి అభివృద్ధి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది కానీ ఇంతవరకు ఎన్ని కోట్లు వచ్చినాయి ఎక్కడ ఎంత ఖర్చు పెట్టినారో ప్రజలకు అర్థమయ్యే విధంగా బహిరంగంగా ప్రకటించాలి. లక్ష కోట్ల ది హామీ ఎంత నిజమో ప్రజలు గుర్తిస్తున్నారు కానీ నల్లమల్ల ప్రాంతానికి కొత్తగా వచ్చింది ఏమీ లేదు గతంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన గిరి వికాస పథకములోనిదే ఇందిరా గాంధీ పేరు వచ్చే విధంగా ఇందిరా గిరి వికాస పథకము ప్రకటించుకుని కేంద్రం ఇచ్చిన రాయితీపై రాష్ట్ర ప్రభుత్వం వాటా చెల్లింపు సైతము లేకుంటేనే ఇందిరా గిరి వికాస పథకంగా ఆర్భాటంగా ప్రకటించారు పూర్వము నల్గొండ మహబూబ్ నగర్ జిల్లా పరిధిలోని చెంచులకు ఏను దండుగా నిలిచిన ఐ టి డి ఏ ను నిర్వీర్యం చేసినారు. నిధులు లేవు నియామకాలు లేవు ఖాళీలు ఎక్కిరిస్తున్నాయి ప్రత్యేక అంబులెన్స్ లేవు పుట్టిన బిడ్డకు సంరక్షణ చర్యలు లేవు. గర్భిణులకు ప్రసవానికి అచ్చంపేటకు రావాల్సిందే ప్రధాన రహదారికి రావడం ఒక ఎత్తు అయితే అక్కడి నుండి ప్రభుత్వ దావకానకు రావడం మరో ఎత్తు శిశు మరణాలు గర్భిణీ మరణాలు సర్వసాధారణం అందుకే ఏటా చెంచు జనాభా తగ్గుతుంది సంక్షేమమని 12,600 కోట్లు అన్నారు ఎట్లా సాధ్యమైతుందో చెప్పాలి చెంచు పెంటలలో దామఖానాలు కట్టాలి పోషక ఆహారము పెట్టాలి ఉపాధి అవకాశాలు పెంచాలి చిన్నారులకు విద్య అందించాలి ఇవన్నీ వారికి అందుబాటులోనే ఉంచాలి ఉంటే కానీ కేంద్ర పథకాల కు పేర్లు మార్చుకొని హడావుడి చేస్తే ఎలాంటి ఫలితం ఇవ్వదు గిరిజనుల, నల్లమల ప్రాంత అభివృద్ధికి ఎలాంటి స్పష్టమైన ప్రణాళికలు లేవని నల్లమల పర్యటన రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని చేసిన ఒక "ఎన్నికల స్టంట్" అని ఆరోపించారు. నిజంగా నల్లమల ప్రాంత అభివృద్ధికి చిత్తశుద్ధి ఉంటే, చెన్నకేశవ ప్రాజెక్టు మద్దిమడుగు కృష్ణా నది ఏరు వద్ద తీగల వంతెన అచ్చంపేటలో డిగ్రీ కాలేజీ ఏకలవ్య విద్యాలయం ఉమామహేశ్వర ప్రాజెక్టు గురించి సీఎం నోట ఎందుకు హామీ రాలేదు. బిజెపి స్పందించిన పది అంశాలలో స్పష్టత ఎందుకు ఇవ్వలేదు స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది ప్రభుత్వం గిరిజన సంక్షేమంపై చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తోందని బీజేపీ నాయకులు ఆరోపించారు. గిరిజనుల ఆచార సంప్రదాయాలను, వారి జీవన విధానాన్ని అర్థం చేసుకోకుండా కేవలం పైపై మెరుగులతో పథకాలను ప్రకటిస్తున్నారని విమర్శించారు. గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన, విద్య, వైద్యం వంటి అంశాలపై ముఖ్యమంత్రి దృష్టి పెట్టాలని కేవలం పబ్లిసిటీ కోసమే తప్ప, ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కాదని బీజేపీ నాయకులు వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని, రాబోయే ఎన్నికల్లో దీనికి తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పార్లమెంటు కన్వీనర్ రాగి రామకృష్ణారెడ్డి నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ రావు రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ ముక్తాల రేనయ్య గారు నాగర్ కర్నూలు జిల్లా కార్యదర్శిలు సైదులు యాదవ్ శీను నాయక్ మహిళా మోర్చా అధ్యక్షురాలు బల్మూర్ జానకి పత్య నాయక్ పెద్దలు యాదవ్ ఆంజనేయులు మండల అధ్యక్షులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# హైదరాబాదు నగరంలో కొనసాగుతున్న అగ్ని ప్రమాదాలు...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక మే 20 హైదరాబాద్ లో మరో అగ్ని ప్రమాదం జరిగింది. పాతబస్తీలోని ఛత్రినాక పరిధి బోయిగూడా లోని ఓ భవనంలో చెప్పుల గోదాం నిర్వహిస్తున్నారు. ఒక్కసారిగా అందులో మంటలు చెలరేగి ఇతర భవనాలకు వ్యాపించాయి. స్థానికుల సమాచారంతో ఘటన స్థలానికి పోలీసులు చేరుకున్నారు. 2 ఫైర్ ఇంజన్లతో మంటలను అదుపు చేశారు. ఈ సంఘటనలో ఇలాంటి ప్రాణనష్టం జరగలేదని స్థానిక పోలీసులు తెలిపారు. అగ్ని ప్రమాదం ఎలా జరిగింది కరెంటు సర్క్యూట లేదా ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# నూతన కల్వర్టు ప్రారంభించిన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక మే 20 హైదరాబాద్ కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జీడిమెట్ల డివిజన్ వెంకన్న హీల్స్ కాలనీలో నూతనంగా నిర్మించిన కల్వర్టును మంగళవారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీలో అకాల వర్షాలతో ముంపుకు గురవడాన్ని తగ్గిస్తూ సురక్షితమైన ప్రయాణం కోసం కాలువలలో రిటర్నింగ్ వాల్ నిర్మాణం తో పాటు కల్వర్టుల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ప్రజల రక్షణ సంక్షేమమే మొదటి ప్రాధాన్యతగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల డివిజన్ బిఆర్ఎస్ నాయకులు వెంకన్న హిల్స్ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బహిరంగ చర్చకు సిద్ధం



మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా బచ్చన్నపేటఅసలు బాధితుడే కానీ వ్యక్తితో అక్రమ పిటిషన్ ఇప్పించి, నన్నే కాదు,మొత్తం కాంగ్రెస్ పార్టీనే బదునాము చేసే కుట్రలు సొంత పార్టీ నాయకులు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిన్న జరిగిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి విషయంలో బచ్చన్నపేట మండలములోని,కొన్నే గ్రామానికి చెందిన బాధితులు కరోళ్ల జ్యోతి ,భర్త, సంపత్ కు రావాల్సిన చెక్కును,ఇవ్వాలంటే 25 వేల రూపాయలు పట్టుకొని రండి అని, నేను కరోళ్ల సాగర్ అనే వ్యక్తికి ఫోన్ చేసి,మండల పార్టీ అధ్యక్షులు అయ్యిన నూకల బాల్ రెడ్డి చెప్పాడనేఅభియోగంతో,నాగపూరి కిరణ్ కుమార్ గౌడ్,నూకల బాలిరెడ్డి,ల పైన జనగామ ఎస్ హెచ్ ఓ, సిఐ దామోదర్ రెడ్డి కి కలిసి,చెక్కులకు సంబంధం లేని వ్యక్తి అయ్యిన సాగర్ తో బలవంతంగా అక్రమ పిటిషన్ ఇప్పించడం జరిగింది.గతంలో చాలా రోజుల నుంచి, సామాజిక సేవ లక్ష్యంగా మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ రాజలింగం కుమారుడు నాగపూరి కిరణ్ సీఎంఆర్ఎఫ్ చెక్కుల రూపంలో, మరియు ఎల్ వో సి రూపంలో లక్షలాది రూపాయల విలువ చేసే చెక్కులను,వందలాది మంది లబ్ధిదారులకి,అదికూడా ఒక్క రూపాయి తీసుకోకుండా ఇవ్వడం,అందించడం జరిగిందిఇప్పుడు కిరణ్ ద్వారా మండలానికి చెందిన 2,3 గ్రామాలకు చెక్కులు ఇప్పించే పనిలో,ఒక మండల పార్టీ అధ్యక్షుడి హెూదాలో నేను, కిరణ్ దగ్గరికి వెళ్లి ఇప్పించే క్రమంలో ఏ మాత్రం చెక్కులకు సంబంధం లేని వ్యక్తి అయిన కరోళ్ల సాగర్ ను తెరమీదికి తెచ్చి,అతనితో అక్రమ పిటిషన్ ఇప్పించి, కేవలం బాలిరెడ్డి,కిరణ్ మీద మాత్రమే కాదు,కాంగ్రెస్ పార్టీనే భ్రష్టు పట్టించాలని ప్రయత్నం చేస్తూ,పతకం ప్రకారం పోలీస్ స్టేషన్ కు వెళ్లిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు.నేను చెక్కుల కొరకు డబ్బులు డిమాండ్ చేసినట్లు జనగామ చౌరస్తా లో బహిరంగ చర్చచేసి, అంబేద్కర్ విగ్రహం సాక్షిగా రుజువు చేయాలని,అదికూడా బలవంతపు పిటిషన్ ఇప్పించిన ప్రతి నాయకుడు చొరవ చూపించాలని డిమాండ్ చేస్తున్న అని అన్నారు.ఏ వ్యక్తి అయితే పిటిషన్ ఇచ్చిండో,అతనే స్వతహాగా ఒక వీడియో చేసి నూకల బాల్ రెడ్డి నైనా నాకే పంపించి, మా బాబాయ్ కు చెక్కు వస్తుంది అంటే డిసిసి ఆఫీస్ కు వెళ్లాను, అక్కడ వారే నా సంబంధం లేని విషయంలో పిటిషన్ ఇప్పించారు, నాకేం సంబంధం లేదు,అని వివరణ ఇవ్వడం జరిగింది. ఇప్పటికైనా నిజ నిజాలు ,నాయకులు ,కార్యకర్తలు తీసుకోవాలని అన్నారు.

# జగన్ రెండవసారి సీఎం కావాలి

## వైయస్ వీరాభిమాని బొడ్డు ప్రవీణ్




మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం ఇడుపులపాయలోని మహానేత వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి సమాధి దగ్గర 101 కొబ్బరి కా కొట్టి వైఎస్ఆర్ ఆశీస్సులు జగన్, ఆశీస్సులు వైయస్సార్ కార్యకర్తలపై ఉండాలని ఏపీలో అనేక కుట్రలకు తెరలేపి పోలీసులను అడ్డుపెట్టుకొని కార్యకర్తలను లీడర్లను జగన్ కు దూరం చేయాలని చూస్తున్నారు కానీ కార్యకర్తను కంటికి రెప్పల కాపాడుకునే ఫ్యామిలీ వైయస్సార్ ఫ్యామిలీ అలాంటి ఫ్యామిలీకి వైయస్సార్ వీర అభిమానిగా బొడ్డు ప్రవీణ్, 15 సంవత్సరాలుగా లేక కార్యక్రమాలు చేస్తున్నాను నేను రాబోయే రోజుల్లో జగన్ గెలుపు కొరకు నా వంతు పెద్ద బాధ్యతగా తీసుకొని ఏపీలో తెలంగాణ రాష్ట్రంలోఅభిమానులు జగన్ కొరకు ఎన్నో పోలీస్ కేసులు పెట్టిన భయభ్రాంతులకు గురి చేసిన అందర్నీ అరెస్టు చేసిన జగన్ కు మరింత దగ్గర తప్ప జగన్ దూరం చేసుకునే పరిస్థితిలో అభిమానులు లేరు రాబోయే రోజుల్లో జగన్ రెండోసారి సీఎం అవ్వడం కాయం ఎవరు ఎన్ని కుట్రలు చేసిన భయపడి వెనక్కి తగ్గని లేదని వైయస్సార్ అధినేత జగన్ ఆశీస్సులు తెలంగాణ అభిమానులపై కూడా ఉండాలని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలిచింది అంటే వైయస్సార్ చేసిన పథకాలతోని కాంగ్రెస్ పార్టీ గెలిచింది అదేవిధంగా షర్మిలమ్మ వైఎస్ఆర్ అభిమానులు జగనన్నకు ఓటెయ్యండి చెప్పడంతోని వైయస్సార్ అభిమానులు కాంగ్రెస్ కు ఓటు వేశారు, వైఎస్ఆర్ అంటే ఓ నమ్మకం జగన్ అంటే ఒక ధైర్యం భరోసా తండ్రికి తగ్గ తనయుడు జగన్ అని ఆంధ్ర ప్రజలు జగన్ పైన ఎన్ని కుట్రలు చేసినా సీఎం చేశారు ఇప్పుడు జగన్ ను ఎందుకు వద్దాం వద్దనుకున్నా ము అని ఆంధ్ర ప్రజలుబాధపడుతున్నారు, ఎన్నో హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి ఏపీలో పచ్చ పార్టీ అధికారంలోకి వచ్చింది జగన్ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే వ్యక్తి అబద్ధాలు చెప్పి మోసం చేయడు కాబట్టే ఈరోజు ప్రజలు గమనిస్తున్నారు జగన్ ను ఎందుకు దూరం చేసుకున్నామని రాబోయే రోజుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది తెలంగాణలో వైఎస్ఆర్ అభిమానులు జగన్ కొరకు ఒక సైన్యాన్ని ఏర్పరచుకుంది జగన్ కార్యకర్తలకు ఒక ధైర్యం ఒక భరోసా వైయస్ వీరాభిమాని బొడ్డు ప్రవీణ్ అన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 21 మే 2025

## నల్లమల ఖనిజ సంపదపై ముఖ్యమంత్రి కన్ను పడింది... రేగ కాంతారావు..




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక మే 20 హైదరాబాద్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు వింటుంటే దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లు ఉందని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు మండిపడ్డారు. తెలంగాణ భవన్ లో ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి చేసింది రవ్వంత చెప్పుకునేది కొండంత కేసీఆర్ హయాంలో గిరిజన ఆదివాసీలకు శాంతియుత పద్ధతిలో పట్టాలు పంపిణీ జరిగిందని. ఈ విషయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియదా అని ఆయన ప్రశ్నించారు. నల్లమల ఖనిజ సంపదపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కన్ను పడిందని మాటిమాటికి నల్లమల పేరు తీస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. నల్లమల్ల ఫారెస్ట్ లో ఏమైనా లంకె బిందెలు ఉన్నట్టు ముఖ్యమంత్రికి కలవచ్చిందేమో అందుకే నల్లమల పేరు మాటిమాటికి తీస్తున్నారని ఆయన అన్నారు.



## వివాహ వేడుకలలో పాల్గొన్న బి ఆర్ ఎస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు రమావత్ రవి నాయక్

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం పొట్టి వాణి తండా గ్రామ వాస్తవ్యులు కీర్తిశేషులు రమావత్ హచ్చ మారు కుమారుడు రమావత్ రమేష్ నాయక్ రిసెప్షన్ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బి ఆర్ఎస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు రమావత్ రవి నాయక్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రమావత్ కుమార్ నాయక్ రమావత్ రాజు నాయక్ రమావత్ వినోద్ నాయక్ రమావత్ రాంబాబు నాయక్ రమావత్ అశోక్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎదురే నాగమ్మ అకాల మరణం




మన సాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) తెలంగాణ అసైన్డ్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి.శ్రీకాంత్ మాట్లాడుతూ... ఎగిరే నాగమ్మ కు ముగ్గురు కుమారులు. ఇద్దరు కూతుర్లు ఉన్నారు. అందులో పెద్ద కుమారుడు స్వర్గస్తులయ్యారు.. నాగమ్మ వయసు 58 సంవత్సరాలు మరణం:-12-05-25 రోజున స్వర్గస్తులయ్యారు... దశదినకర్మ:-22- మే 2025 గురువారం ఉదయం 10 గంటల 30 నిమిషాలకు దశదినకర్మ నిర్వహించబడునని తెలియజేశారు లింగంపేట్ గ్రామం.. జడ్చర్ల మండలం..మహబూబ్నగర్ జిల్లా జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ కి... స్వయాన నాయనమ్మ వరుస అవుతుంది అని తెలియజేశారు




## ఒక్కసారి మొదలైన అనుబంధం ఇరవై ఏళ్లు గడిచినా చెదిరిపోలేదు!

నాగర్‌కుంట పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనవిజయం!

మన సాక్షి గొంతుక/షాద్ నగర్కాలం మారినా, రేంజి మార్చినా, జీవితాలు బిజీ అయినా... పాఠశాల జ్ఞాపకాలు మాత్రం మనసుల్లో పదిలంగా నిలిచే అమూల్య ఆస్తి. అదే అనుబంధం మరోసారి అద్భుతంగా అనుబంధాల ఉత్సవంగా నిలిచింది. షాబాద్ మండల పరిధిలోని నాగర్‌కుంట గ్రామంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002%-%2003 సంవత్సరాల్లో ఏడవ తరగతిలో చదివిన పూర్వ విద్యార్థులు ఈ మధ్యే ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు.చిన్ననాటి స్నేహాలు తిరిగి ప్రాణం పోసుకున్న ఈ సదస్సు %-% పాఠశాల ప్రాంగణంలో చిన్నా చితకా నవ్వులు, జ్ఞాపకాలతో, అనుభూతులతో, చర్చలతో కళకళలాడింది. పూర్వ విద్యార్థులు %-% తమ తీపి జ్ఞాపకాలను పంచుకుంటూ, జీవిత ప్రయాణాల్లో పొందిన అనుభవాలను షేర్ చేసుకుంటూ %-% గాఢమైన అనుబంధాన్ని పునః స్థాపించుకున్నారు.ఈ కార్యక్రమం విజయవంతంగా జరుగడంలో భాగస్వాములైన తోటి విద్యార్థులు, గౌరవనీయులు అయిన ఉపాధ్యాయులు (టీచర్లు)అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ %-% "ఒకప్పుడు చీరాల బ్యాగుల్లో పుస్తకాలు పెట్టుకొని వచ్చిన మనం, నేడు జీవన యాత్రలో వివిధ రంగాల్లో ఉన్నా%ూ% ఆ పాఠశాలే మన జీవితానికి బేస్ అయింది. మన గుణాత్మకతకు, ఆచరణాత్మకతకు మార్గదర్శిగా నిలిచింది" అన్నారు.ఈ సమ్మేళనం కేవలం పాత జ్ఞాపకాల కోసం కాదు, భవిష్యత్ తరాలకు మార్గం చూపించాలన్న ఆశయంతో కూడినది అని నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో ఇటువంటి కార్యక్రమాలను మరింత పెద్దదిగా నిర్వహించేందుకు కూడా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గాయిత్రి, శిలారణి, విజయలక్ష్మి, కవిత, శిలాదేవి, శారద, అన్నపూర్ణ, జంగయ్య, రమేష్, శ్రీనివాస్, రాములు, రాజు, విద్యార్థులు మొదలగువారు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌కి చెందిన తొలి జాబ్ టెక్ కంపెనీ 'టెక్‌గ్రాడ్స్' బ్రోచర్ ను విడుదల చేసిన చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి శంకర్‌పల్లి మున్సిపాలిటీకి చెందిన కొత్తపల్లి రవీందర్ 14 సంవత్సరాల ఐటీ పరిశ్రమ అనుభవం తర్వాత తన ఉద్యోగానికి రాజీనామా చేసి, ఐటీ రంగం కోసం టెక్‌గ్రాడ్స్ అనే నూతన స్టార్టప్‌ను ఇటీవల స్థాపించారు. హైదరాబాద్‌కి చెందిన తొలి జాబ్ టెక్ కంపెనీ 'టెక్‌గ్రాడ్స్' బ్రోచర్ ను మంగళవారం చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి నగరంలోని ఆయన నివాసంలో విడుదల చేశారు. టెక్‌గ్రాడ్స్ వ్యవస్థాపకుడిని అభినందిస్తూ తన నియోజకవర్గం నుంచి వచ్చిన ఈ సామాజిక ప్రేరణతో కూడిన స్టార్టప్‌ను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఎంపీ రవీందర్ ను ఆకాంక్షించారు. రవీందర్ మాట్లాడుతూ టెక్‌గ్రాడ్స్ లక్ష్యం డిగ్రీ, బీఈ., బీటెక్ విద్యార్థులు, ఐటీ ఆసక్తిగల అభ్యర్థులకు నైపుణ్యాభివృద్ధి, కెరీర్ మార్గదర్శనం, ఇంటర్న్‌షిప్స్, జాబ్ రెడీనెస్, టాప్ ఎంఎన్సీ కంపెనీల్లో నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలను కల్పించడం. ఈ సంస్థ విద్యా వ్యవస్థ, ఐటీ పరిశ్రమ మధ్య గల నైపుణ్య ఖాళీని పూడ్చేందుకు ఐటీ పరిశ్రమ నిపుణుల సహకారంతో ప్రత్యేకమైన ప్రోగ్రామ్స్‌ను రూపొందించింది. ఉద్యోగంలో ఉన్న ఐటీ నిపుణులకు కూడా తక్కువ సమయంలో కెరీర్‌ను అభివృద్ధి చేసుకునే విధంగా ప్రత్యేకంగా డిజైన్ చేసిన ప్రోగ్రామ్‌లు అందిస్తున్నారు. టెక్‌గ్రాడ్స్ కేవలం ఉద్యోగం పొందడానికే కాకుండా, ఐటీ రంగంలో విజయవంతంగా ఎదగడానికి అవసరమైన సమగ్ర మద్దతును అందించే జాబ్ టెక్ ప్లాట్‌ఫార్మ్. ఈ సంస్థ సేవలను పొందదలచిన వారు వెబ్‌సైట్ %షష్.వన్రత్తుఎం.ఏశీఎ% లేదా మెయిల్ ఐడి %ఒబజూజూశీతీవనత్రతుఎం.ఏశీఎ% ద్వారా సంప్రదించాలని ఆయన కోరారు.

## ప్రజాకవి జి.వై.గిరి వర్ధంతి పురస్కరించుకొని జిల్లాస్థాయి అభ్యుదయ సామాజిక చైతన్య గీతాల పోటీలు




మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:ప్రజాకవి జి.వై.గిరి 21వ వర్ధంతి పురస్కరించుకొని జూన్ 1వ తేదీన అభ్యుదయ సామాజిక చైతన్య గీతాల పోటీలు జనగామ జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్నామని కవులు కళాకారుల ఐక్యవేదిక అధ్యక్షులు,జి.వై.గిరి ఫౌండేషన్ చైర్మన్ జి.కృష్ణ అన్నారు.మంగళవారం జనగామలో ఐక్యవేదిక వర్కింగ్ కమిటీ సభ్యుల సమావేశం పొట్టబత్తిని భాస్కర్ అధ్యక్షత జరుగగా ఆయన మాట్లాడారు.ఆదివారం నాడు మద్యాహ్నం 3 గంటలకు గబ్బెట గోపాల్ రెడ్డి భవన్, సిపిఐ కార్యాలయంలో పోటీలు నిర్వహిస్తామన్నారు.అభ్యుదయ, సామాజిక చైతన్య గీతాలు ప్రైవేటు సినిమా పాటలు పాడవచ్చునని అన్నారు.కవులు కళాకారుల ఐక్యవేదిక బాధ్యులు అయిలా సోమనర్సింహచారి 98484 80442,పెట్లోజు సోమేశ్వరాచారి 99489 89778,చిలుమోజు సాయికిరణ్ 70360 84313 లలో ఎవరినైనా ఫోన్ గాని వాట్సప్ ద్వారా గాని ఈనెల 30 తేది లోపు ఆసక్తి కలిగిన గాయనీ గాయకులు పేర్లు నమోదు చేసుకోవచ్చునని అన్నారు. పోటీల్లో పాల్గొనే గాయని గాయకులకు ప్రశంసాపత్రాలు అందజేస్తామని,గెలుపొందిన విజేతలకు ప్రముఖుల చేతుల మీదగా బహుమతి ప్రధానం చేస్తామని, అలాగే ప్రజాకవి జి.వై. గిరి జీవిత సాఫల్య పురస్కారం కళలు,సాహిత్యం, స్వచ్ఛంద సేవారంగాల్లోని ముగ్గురుని ఎంపిక చేసి అందజేస్తామని జి.కృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ కమిటీ సభ్యులు లగిశెట్టి ప్రభాకర్, అయిలా సోమనర్సింహచారి, పెట్లోజు సోమేశ్వరాచారి, గడ్డం మనోజ్ కుమార్, చిలుమోజు సాయికిరణ్, డాక్టర్ వేముల సదానందం, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, రంగరాజు ప్రసాద్,గొలుసుల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

## ప్రజా ప్రభుత్వంలో వికలాంగులకు లక్ష రూపాయలు ప్రోత్సాహకం హర్షణీయం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ: వికలాంగులను వికలాంగులు పెండ్లి చేసుకుంటే ప్రజా ప్రభుత్వంలో లక్ష రూపాయలు ప్రోత్సాహకం హర్షణీయం అని,అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగుల ఆత్మ బంధువు అని నిరూపించుకున్నారని తెలంగాణ వికలాంగుల వేదిక అధ్యక్షులు మేకల సమ్మయ్య యాదవ్ అన్నారు.వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వికలాంగులను వికలాంగులు పెండ్లి చేసుకుంటే రూపాయి రాక పోయేది.గత 10 ఏండ్లలో ఈ జిఓ అమలు కోసం ఎన్నో ఉద్యమాలు చేశాం.గత కెసిఆర్ ప్రభుత్వం పట్టించుకోలేదు.నేటి ప్రజాప్రభుత్వం లో వికలాంగుల కి సంబందించిన ఒక్కో సమస్య పరిష్కారం అవుతున్నందుకు,నా అభ్యర్థన ను,సమస్త వికలాంగుల కోరిక ను గుర్తించిన సిఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క,మంత్రి సీతక్క కి,వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరన్న కు సమస్త వికలాంగుల తరుపున ధన్యవాదములు తెలిపారు.





## సాంస్కృతిక కార్యక్రమాల షెడ్డు ను ప్రారంభించిన ఈవో శ్రీకాంత్ రావు

మన సాక్షి గొంతుకు/మల్యాల మల్యాల మండలం ముత్యంపేట కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో భక్తుల ఆధ్యాత్మికత కోసం సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం నిర్మించిన వేదికను మంగళవారం సాయంత్రం ఆలయ ఈవో శ్రీ కాంతారావు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అర్చకులు, ఆలయ సూపర్డెంట్లు సునీల్, చంద్రశేఖర్, హరిహరనాథ్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాచిగూడ రైల్వే స్టేషన్‌లో 13 మంది బాల కార్మికులకు రక్షణ




హైదరాబాద్, ఏప్రిల్ 16 (ప్రజా గొంతుక): కాచిగూడ రైల్వే స్టేషన్‌లో అనాధ స్థితిలో, శ్రమికులుగా కనిపించిన 13 మంది బాలులను రైల్వే సిబ్బంది, ఆర్పిఎఫ్ బాలల సంక్షేమ శాఖ, ఆశ్రిత సంస్థల సమిష్టి కృషితో సురక్షితంగా రక్షించారు. వీరిలో నలుగురు బాలురను తల్లిదండ్రులకు అప్పగించగా, మిగిలిన 9 మంది బాలులకు కౌన్సిలింగ్, పునర్వాస చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ డైరెక్టర్ బజాలీ, రైల్వే పరిరక్షణ సిబ్బందిలో గ్రోరక్నాథ్,సాంబశివరావు రెడ్డి, గ్రూప్ సిబ్బందిలో యెలప్ప, హెడ్ కానిస్టేబుల్ యెలియా కీలక పాత్ర పోషించారు. చిన్నారుల రక్షణలో చైల్డ్‌లైన్ ప్రతినిధి నరెత్, ఆశ్రిత సంస్థ నుండి కోఆర్డినేటర్లు పర్వతాలు,మాధవి రెడ్డి, సభ్యులు పద్మ, అనూష, యశోద, తేరాస్ భారతి కలిసి పనిచేశారు.రక్షించిన బాలురను తాత్కాలికంగా సైదాబాద్ బాలుర గృహంలో ఉంచి, వారి కుటుంబ వివరాలు సేకరించిన అనంతరం నలుగురిని తల్లిదండ్రులకు అప్పగించారు. మిగిలిన బాలులను వారి వయస్సు, నేపథ్యం ఆధారంగా పునర్వాస కేంద్రాలకు తరలించేందుకు చర్యలు కొనసాగుతున్నాయి.ఈ మొత్తం కార్యక్రమాన్ని ప్రమోదా మేడం పర్యవేక్షించగా, అధికారుల సమన్వయంతో చేపట్టిన ఈ చర్యకు సామాజిక వర్గాల నుండి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.